# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 3 జూలై 2025 | ■ 12 పేజీలు


## రూ.21.50 లక్షల
## విలువైన మద్యం ధ్వంసం

■ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టుబడ్డ మద్యం..
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పర్యవేక్షణలో ధ్వంసం



2



10

# వానొచ్చే.. రైతన్న మురిసే



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఎండలకు వాడిపోయి నేలవాలిన పత్తి మొక్కలకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రాణం పోసినట్లయింది. నేలవాలిన పత్తి మొక్కలు వర్షపు చినుకులకు నిగనిగ లాడుతున్నాయి. ఇంతకాలం వానల కోసం వేచిచూసిన రైతులు సాగు చేసే సమయం దాటిపోతుందని వరుణుడిపై భారం వేసి జూన్ మొదటి వారంలోనే విత్తనాలను విత్తారు. విత్తనాలు విత్తిన తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. దీనికి తోడుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. విత్తిన విత్తనాలు మాడిపోవడంతో కొన్నిచోట్ల రైతులు రెండవ సారి పత్తివిత్తనాలను విత్తారు. అప్పుడప్పుడు వర్షాలు కురిసినా పంటలకు పెద్దగా లాభం జరగలేదు. దీంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది. వర్షాల కోసం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు ప్రాణం పోసినట్లయింది. కురుస్తున్న వర్షాలతో రైతుల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

■ ఊపిరి పోసిన వాన ■ విత్తనానికి పునరుజ్జీవం
■ మెట్ట, వాణిజ్య పంటలను బతికించిన వర్షం..
■ పత్తి, సోయాలపై రెట్టింపైన ఆశలు
■ ఊపందుకున్న వరి నాట్లు
■ వర్షంతో అన్నదాతల్లో సంబురం
■ పత్తిచేలకు ప్రయోజనకరంగా మారిన వానలు
■ పలు ప్రాంతాల్లో అలుగులు పోసిన చెరువులు
■ సాగు పనుల్లో బిజీ అవుతున్న రైతులు



12లో

7

## ఎట్టకేలకు కుభీర్ మండలంలో
## అక్రమణల తొలగింపు

■ ఆర్డీవో కోమల్ రెడ్డి సమక్షంలో డ్రైయినేజీలపై ఆక్రమణలను జేసీబీతో తొలగించిన అధికారులు..
■ ఆక్రమణలను తొలగించాలని తీర్పునిచ్చిన హైకోర్టు ■ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగింపు

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట డ్రైనేజీపై ఉన్న ఆక్రమణలను బుధవారం ఆర్డీవో కోమల్ రెడ్డి సమక్షంలో తొలగించారు. ఆక్రమణల కారణంగా వరదనీరు ఆస్పత్రిలోకి, పక్కనున్న విఠలేశ్వర మందిరంలోకి చేరుతోందని, తొలగించి న్యాయం చేయాలని ఆలయ, పంచాయతీ అధికారులు కోర్టులో కేసు వేశారు. ఈ క్రమంలో ఆక్రమణ దారులు కూడా కోర్టును ఆశ్రయించారు. ఇటీవల హైకోర్టు ఆక్రమణలు తొలగించాలని తీర్పు ఇవ్వగా తహసీల్దార్ శివరాజ్ ఆక్రమణదారులతో మాట్లాడి కొన్నింటిని తొలగించారు. కొంతమంది వ్యాపారులు వినకపోవడంతో బుధవారం ఆర్డీవో కోమల్ రెడ్డి పోలీసు బందోబస్తు మధ్య వాటిని తొలగించారు.

## అట్రాసిటీ కేసులు
## సత్వరం పరిష్కరించాలి

3లో

■ విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా
■ ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలి
■ జిల్లాకు 20,408 మెట్రిక్ టన్నుల యూరియా..



## వర్షాల నేపథ్యంలో
## అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ : వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉం డాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం సచివాలయంలో కలెక్టర్లు, ఉన్నతా ధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## కవ్వాల్ అభయారణ్యంలో
## వృక్ష విలాపం



■ కవ్వాల్‌లో టేకు చెట్ల నరికివేత
■ అర్ధరాత్రి టేకు కలప స్మగ్లింగ్
■ రూ. లక్షలు విలువైన కలప మాయం
■ పట్టించుకోకపోతే ఉన్న టేకు చెట్లు కనుమరుగు

జన్నారం: జన్నారం అటవీ డివిజన్‌లోని కవ్వాల్ సెక్షన్ పరిధిలో విలువైన టేకు చెట్లు నరికివేతకు గురయ్యాయి. కలప స్మగ్లర్లు గుట్టు చప్పుడు కాకుండా కవ్వాల్ బీట్ బోడగుట్ట ప్రాంతంలో మూడు టేకు చెట్లను నరికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే సంఘటన జరిగి వారంరోజులైనా అటవీ శాఖ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. బుధవారం అడవికి వెళ్లిన ఓ వ్యక్తి గమనించడంతో విషయం బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి నరికివేతకు గురైన చెట్ల కొలతలు సేకరించారు.

వివరాలు 8లో





# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య

## పదేళ్ల క్రితం మూతపడ్డ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం

**మంచిర్యాల, జూలై 2 (ప్రభాత సమాచారం)**
సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని డీఈ వో యాదయ్య తెలిపారు. వేంపల్లిలో పదేళ్లుగా మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను బుధవారం డీఈవో యాదయ్య పునః ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 10 మంది విద్యార్థులు చేరగా పాఠశాలను పునఃప్రా రంభించడం సంతో షంగా ఉందన్నారు ప్రైవేటు పాఠశాలకు దీటుగా సర్కారు బడుల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసు న్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం నంనూర్ మం డల పరిషత్ ప్రాథమిక పాఠ శాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులను చప్పట్లతో ప్రోత్సహించారు. కార్యక్ర మంలో సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, ఎంఈవో తిరుపతిరెడ్డి, మండల నోడల్ అధికారి హనుమాండ్లు, హెచ్ఎం సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**15 ఏళ్ల తర్వాత తెరుచుకున్న సర్కారు బడి**
గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తుందని దండేపల్లి మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య, ఎస్సై ఎండీ తహసీనోద్దీన్ అన్నారు. దండేపల్లి మండలం కొత్తమా మిడిపల్లి గ్రామంలో 15ఏళ్ల కిత్రం విద్యార్థులు లేక మూతబడింది. బడిబాటలో భాగంగా 20మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. దీంతో గ్రామస్థులతో కలిసి అధికారులు, నాయకులు పాఠశాలను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పునః ప్రారంభానికి గ్రామస్థులు కృషి అభినందనీయమన్నారు. సర్కారు బడిని బతికించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగితే ఉన్నతాధికారులతో మాట్లాడి సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామస్తులు సర్కారు బడికే పిల్లలను పంపించాలని, బడిని కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. బడిని నిలదొక్కుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య అందుతున్నదని, పిల్లలను పెద్ద సంఖ్యలో పంపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యు రాలు గడ్డం నాగరాణి త్రిమూ ర్తి, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందుల శ్రీనివాస్, మాజీ సర్పంచు గడ్డం రాజయ్య, నాయకులు గడ్డం రాంచందర్, బత్తుల రమేష్, అక్కల కృష్ణ, ఎంఐసి నగేష్, సీఆర్‌పి నర్సయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.



# ముగ్గురు ముగ్గురే..!

- నిధుల ప్రొసీడింగ్ కాపీలపై త్రీ ఫేస్ ప్రచారం..
- సోషల్ మీడియా వేదికన నేతల ధన్యవాదాలు

**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ముథోల్ తాలూకాలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల ప్రొసీడింగ్ కాపీలను విడుదల చేశారు. తాలూకా స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ సమస్యలపై మంత్రులను కలవడం, అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా సమస్యల సాధనకు నిధులు మంజూరు అవుతున్నట్లు సంబంధిత మంత్రులకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పేర్కొనగా.. మరోపక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముథోల్ తాలూకా కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిల అభిమానులు సైతం ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్న నిదర్శనమే ప్రొసిడింగ్ కాపీలు మంజూరంటూ సిమ్ వేదికగా పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఫాలోవర్స్ పోస్టులు పెడుతున్నారు. ముగ్గురు నాయకుల అభిమానులు, ఫాలోవర్స్ నిధులు మంజూరుపై సోషల్ మీడియా వేదికగా ఎవరికి వారు జరుపుతున్న ప్రచార తీరు త్రీ 'ఫేస్' ప్రచారం అంటూ సెటైర్స్ వేస్తున్నారు.

# ఇండ్ల ముందు కాంగ్రెస్ మోసాలపై ఫ్లెక్సీలతో నిరసన

## ఇచ్చోడ మండలంలో ఘటన

**ఇచ్చోడ, జూలై 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముకరా కే గ్రామస్తులు కాంగ్రెస్ మోసాలపై నివేదన రీతిలో బుధవారం నిరసన చేపట్టారు. గ్రామస్తులు తమ ఇంటిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వాటిలో రాసి పెట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు రూ.రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకాలు అమలు కావడం లేదని, యువతులకు స్కూటీలు సైతం పంపిణీ చేయడం లేదని ఫ్లెక్సీల్లో వివరించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# అందరికి ఆదర్శం గోడం రామారావు



**ఇచ్చోడ, జూలై 2 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గంను అన్నిరంగాలలో అభివృద్ధి పరచిన మహనీయుడుమాజీ మంత్రి కీర్తిశేషులుగోడం రామారావు అని పలువురు వక్తలు కొనియాడారు. గోడం రామారావు 93 వ. జయంతి సందర్భంగా ఇచ్చోడలో అయన అభిమానులు మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అభిమానుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోన్ కాంబ్లే కృష్ణ కుమార్, పి. తులసి రామ్ నరాల శ్రీనివాస్, పెందుర్ కేశవ్, సజ్జద్,అంబేకర్ పాండు తోపాటు వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ఇంద్రవెల్లి, తలమడుగు, గుడిహత్నూర్, ఇచ్చోడ, బోథ్ బజార్‌హాత్నూర్ తదితర మండలాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సన్మానం తెచ్చిన తంటా..

- సస్పెండ్ అయిన నేతలతో మంత్రుల సన్మానం..
- ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల్లో గందరగోళం

**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ నియమావళికి విరుద్ధంగా వ్యవహరించడంతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన నేతల వ్యవహార శైలి తాజాగా కలకలం రేపుతోంది. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి సస్పెండ్ అయిన నేతలతో సన్మానాలు చేయించుకోవడం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వివాదానికి దారితీస్తున్నది.

**సస్పెండ్ అయిన నేతలతో సన్మానం...**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు తొలిసారిగా వచ్చిన జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామిలు ఆదిలాబాద్ పర్యటనకు వెళ్లారు. అక్కడ సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి, దివంగత రామచంద్ర రెడ్డి ఇంటికి మంత్రులు వెళ్లారు. రామచంద్ర రెడ్డి అల్లుడు సంజీవరెడ్డి సహా కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన జిల్లా మాజీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత సహా మరో ఇద్దరు నేతలు అక్కడ మంత్రులను సన్మానించారు. వీరంతా గతంలో కాంగ్రెస్ నియమావళి ఉల్లంఘించి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వారే. ఈ వ్యవహారం అక్కడి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సహా పార్టీ సీనియర్లను ఆగ్రహాన్ని నింపింది. సస్పెండ్ అయిన వారితో మంత్రులు సన్నిహితంగా మెలగడం దేనికి సంకేతాలు అని వారు ప్రశ్నిస్తున్నారు. పార్టీ కోసం తాము కష్టపడితే పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వారితో కలిసిపోవడాన్ని ఖండిస్తున్నారు. ఈ వ్యవహారం తాజాగా వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది. సస్పెండ్ అయిన వారిని మళ్లీ పార్టీలోకి తీసుకుంటారా అని పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు చర్చించుకుంటున్నారు.

# రూ.21 లక్షల విలువైన సీజ్ చేసిన మద్యం ధ్వంసం



**చింతలమానేపల్లి, జూలై 2 (ప్రభాత సమాచారం)**
కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఫిబ్రవరి 26న ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో పట్టుబడిన మద్యం సీసాలను బుధవారం పోలీసులు రోడ్డురోలర్‌తో ధ్వంసం చేశారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో అధికారుల అందిన సమాచారం మేరకు చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో తనిఖీ చేశారు. గ్రామంలో నలుగురు వ్యక్తులు తమ ఇళ్ల వద్ద అక్రమంగా నిల్వ చేసిన రూ.21,50,890 విలువ చేసే మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. న్యాయ పరమైన ప్రక్రియ పూర్తి కావడంతో నాలుగు కేసులకు సంబంధించి సీజ్ చేసిన రూ. 21,50,890 విలువ గల మద్యాన్ని జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్, ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ సమక్ష్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో వీడియో రికార్డింగ్ చేస్తూ ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్సైజ్ చట్టం 34ఏ, ఆర్‌పీచట్టం 135సీ కింద కేసులు నమోదు చేయగా



న్యాయపరంగా ప్రక్రియ పూర్తి కావడంతో ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సీఐ రమేష్, చింతలమానేపల్లి ఎస్సై ఇస్లావత్ నరేష్, డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కరించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కరిస్తూ బాధితులకు భరోసా కల్పించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. కొత్తగా ఎంపికైన సభ్యులకు తొలుత నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసమే ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వ ఫలాలు ఎస్సీ, ఎస్టీలకు అందించేలా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముందుగా జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి సునీతాకుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని విధివిధానాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్రా, సబ్ కలెక్టర్ యువరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్‌రావు, డీఎస్పీ జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## నిండు కుండలా గడ్డెన్న ప్రాజెక్ట్

ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)

బైంసా పట్టణంలోని గడ్డెన్న వాగు ప్రాజెక్ట్‌లో వర్షపు వరద నీరు చేరి,నిండు కుండలా కనిపిస్తుంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 358.70 ఎంటీఎస్ కాగా, ప్రస్తుతం 355.50 ఎంటీఎస్‌గా ఉంది. వర్షపు వరద నీరు భారీగా చేరగా ప్రాజెక్టు నిండుకుండలా అ నిపించడంతో సందర్శకుల తాకిడి మొదలైంది. నీటి అందాలను తిలకిస్తూ పర్యాటకులు సందడి చేస్తున్నారు.

## ప్రమాదం జరిగితేనే... పట్టించుకుంటారా?

జన్నారం, జూలై 2 (ప్రభాత సమాచారం)

జన్నారం మండలం సింగరాయపేటకు వెళ్లే ప్రధాన విద్యుత్ లైన్ స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా మారాయని రైతు పోచయ్య వాపోయారు. గాలివాన వస్తే పడిపోయి ప్రమాదం జరిగే అవకాశాలున్నాయన్నారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. స్తంభాలు కిందపడకముందే సరిచేయాలని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.



# బాలల బాల్యం బడులకు అంకితం

## ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూ లించడానికి అన్ని శాఖల సమన్వయం ఎంతగానో ఉపయో గపడుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులతో ఆపరే షన్ ముస్కాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. బాలల బాల్యం బడులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా, కర్షకులుగా కొనసాగరాదని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పిల్లలను కార్మికులుగా వినియోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికా రులకు సూచించారు. జిల్లా పోలీస్ శాఖతరపు నుండి సిసిఎస్ బృందం, షీటీం బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇద్దరు సీఐలతో కూడిన ముస్కాన్ బృందం సంసిద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



వాంకిడి, జూలై 2 (ప్రభాత సమాచారం)

రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండల కేంద్రంలో గల రాయల్ ఫర్టిలైజర్ దుకాణాన్ని బుధవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు రిజిస్టర్, నిల్వలను పరిశీలించారు. జిల్లాలో రైతల వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. దుకాణంలో ధరల పట్టిక, స్టాకు నిలువల పట్టికను షాపు ముందు ప్రదర్శిం చాలని చెప్పారు. యూరియా, డీఏపీ, ఇతర మందులను అధిక ధరలకు విక్రయించినట్లుగా ఫిర్యాదు అందితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ప్రతీ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేయాలన్నారు. స్టాకు, నిల్వల వివరాలను ప్రతి రోజు సమర్పించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున మొక్కలు నాటేందుకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఈ ఏడాది పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంటు, తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ఖాజా అజీజొద్దీన్, వ్యవసాయ అధికారి గోపికాంత్, గిర్దావార్ మాజీద్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 'స్థానిక' ఎన్నికల్లో సత్తాచాటాలి

- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి..
- ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్

ఇచ్చోడ, జూలై 2 (ప్రభాత సమాచారం)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌స్థాయి బాధ్యులు సిద్ధంగా ఉండాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. అదే సమయంలో నాయకులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యాచరణ గురించి వివరించాలని శ్రేణులకు సూచించారు. బుధవారం నేరడిగొండలోని ఆయనక్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండలఅధ్యక్షులునాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తల దేనన్నారు. బోథ్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలందరూ గ్రామాల అభివృద్ధేలక్ష్యంగా కార్యక్రమాలను, అభివృద్ధిని వివరిస్తూ పనిచేయాలని శ్రేణులకు సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ ఒక్కరూ ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డ గంగారెడ్డి, వైస్ చైర్మన్, నేరడిగొండ మండల కన్వీనర్ ఆడేవసంత్ ,తలమడుగు మాజీ జడ్పీటీసి గోక గణేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గొర్ల రాజు యాదవ్, నారాయణ సింగ్, తలమడుగు మండల కన్వీనర్ మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్, భీంపూర్ మండల కన్వీనర్ అశోక్, తాంసి మండల కన్వీనర్ కొడల నారాయణ,గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్, సిరికొండ మండల కన్వీనర్ షేక్ ఇమామ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ ముస్తఫా, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దంపోతరెడ్డి, వివిధ మండల కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత రజియాసుల్తానాకు ఘన సన్మానం

మందమర్రి, జూలై 2 (ప్రభాత సమాచారం)

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న ఈజీఎస్ ఏపీవో రజియా సుల్తానాను ఎంపీడీవో రాజేశ్వర్, ఇతర అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఏసియా ఇంటర్నేషనల్ వైదిక్ అకాడమీ ఆధ్వర్యంలో సామాజిక సేవ అనే అంశంపై ఏపీవో రజియా నిర్వహించిన పరిశోధనకు గాను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ హైదరాబాదు నుండి గౌరవ డాక్టరేట్ ఇటీవల అందుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు డాక్టరేట్ గ్రహీతను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎం లలిత, ఈజీఎస్ ఈసీ మధు, టీఏ రాజమల్లు,కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈద లింగయ్య, సత్యనారాయణ, రాజేందర్, మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, గందె రామచందర్, బీఆర్ఎస్ నాయకులు ఫిరోజ్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కొండపల్లి హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



**బెజ్జూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన డి. కొండ శ్రీధర్ చారి హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్ రావు వివరాలను వెల్లడించారు. పెంచికల పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కొండపల్లి గ్రామానికి చెందిన డి.కొండ శ్రీధర్ చారిని తన భార్యతో అక్రమ సంబంధం ఉందని, అనుమానంతో పొట్టి రాజన్నహత్య చేశాడు. అతనికి సహకరించిన భార్య రజిత, సోదరుడు పొట్టి లచ్చన్నలను బుధవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను బుధవారం పెంచికలపేట పెట్రోల్ పంప్ వద్ద పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుల వద్ద నుంచి రెండు గొడ్డళ్లు, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పొట్టి రాజన్న, రజితకు 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు మగ సంతానం ఉన్నట్లు తెలిపారు. తన భార్యతో కొండపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకొని అక్రమ సంబంధం ఎప్పుడు కొనసాగించాలని వేధిస్తూ ఉండేవాడని తెలిపారు. అక్రమ సంబంధం కొనసాగించకపోతే అందరికీ చెప్పి పరువు తీస్తానంటూ బెదిరించేవాడు. ఎప్పటికైనా పరువు తీస్తాడని అనుమానంతో గత నెల 30న రాత్రి సమయంలో పొట్టి రాజన్న , అతని భార్య రజిత, సోదరుడు లచ్చన్న, పథకం ప్రకారం రజిత తో ఫోన్లో మాట్లాడుతూ తరచూ కలుసుకునే చోట కలుద్దామని, పిలిపించి ముగ్గురు కలిసి శ్రీధర్ ని అతి దారుణంగా గొడ్డలితో, కత్తితో నరికి హత్య చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెంచికలపేట ఎస్సై కొమురయ్య, తదితరులు ఉన్నారు.



## ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లోని ప్రాచీనమైన ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం ఈ నెల 3, 4 తేదీలలో నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. 3వ తేది ఉదయం 9 గంటలకు మహిళల అందరిచే గంగ నీళ్లతో అభిషేకం మధ్యాహ్నం 11 గంటలకు మల్లేశం పంతులు చేతుల మీదుగా ముత్యాల పోచమ్మ అమ్మవారికి అభిషేకం, పూజా కార్యక్రమం ఉంటుందన్నారు. ఖానాపూర్ పరిసర ప్రాంత ప్రజలు ముత్యాల పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు.

## తల్లి పేరిట ఒక మొక్కను నాటాలి

### సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు



**కాగజ్‌నగర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబు సూచన మేరకు, ప్రతి విద్యార్థి తల్లి పేరిట ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. కాగజ్నగర్ బలగాల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. పాఠశాల రోడ్డుపై వచ్చిన సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు



**కాగజ్‌నగర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎరువులు, విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీశ్ బాబు తెలిపారు. పట్టణంలోని బీట్ మార్కెట్‌లో పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం జరుగుతున్న ఎరువుల పంపిణీకి హాజరై రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా ఎరువులు సరఫరా చేయడం లేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## 'అధిక ధరలకు యూరియా విక్రయం'




**రెబ్బెన, జూలై 2 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో యూరియా ఎరువును అధిక ధరలకు విక్రయిస్తు న్నారని, రైతులకు సరైన సమయంలో అందడం లేదని బుధవారం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం ఆరోపించారు. యూరియా పంపిణీని సహకార సంఘం కార్యాలయంలోనే అందజేయాలన్నారు.



## ఆషాఢం.. గోరింట సంబురం

**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఒలంపియాడ్ పాఠశాలలో ఆషాఢ మాసం గోరింటాకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. మన వాతావరణం ప్రకారం ఆషాఢంలో వర్షాలు పడడంతో వాతావరణం చల్లగా మారుతుందన్నారు. ఈ క్రమంలో సూక్ష్మక్రిములు చేతులకు అంటుకొని అంటు రోగాలు వ్యాపించే క్రమంలో గోరింటాకు పెట్టుకుంటే అంటు రోగాలు దరిచేరవని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



**మందమర్రి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 9 దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడారు. కార్మికులు సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడానికి సిద్ధమైందని ఇదే జరిగితే కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాలనే డిమాండ్ తో ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులతో పాటు సింగరేణిలోని అన్ని విభాగాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జేఏసీ కార్మిక సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టిబిజికేఎస్, జిఎల్బికేఎస్ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, కాంపల్లి సమ్మయ్య, శంకర్రావు మిట్ట సూర్యనారాయణ, ఎస్ నాగరాజ గోపాల్, రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, మేడిపల్లి సంపత్, వీరారెడ్డి, తిరుపతి, రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**జన్నారం, జూలై 2 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని జన్నారం ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ సూచించారు. బుధవారం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత విద్యార్థులకు అవగాహన



**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం పాక్ పట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై సోన్ పిహెచ్సి సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయిశిల్ప మాట్లాడుతూ... వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే చాలా వ్యాధులు దూరమవుతాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకన్న ఉపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్ రావు, రవికాంత్, రవికాంత్, జె.శ్రీధర్, అరుణ, రాథోడ్, ఆశా సిబ్బంది రాజేశ్వరి, వనిత, లాహరిక తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్‌లో భారీ వర్షం

**నార్నూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండల కేంద్రంతో పాటు భీంపూర్, కొత్తపల్లి, మహాగావ్, చోర్గావ్, తదితర గ్రామాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం రావడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. దినమంతా ఎండగా ఉండి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. మోస్తరు వర్షాలు కురిస్తే రైతుల పంటకు దిగుబడి వస్తుందని ప్రజలు పేర్కొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డీఈవో

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మెనూ ప్రకారం భోజనం ప్రభుత్వం అందిస్తున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం తాంసి మండలంలోని గొట్కూరి, గిరిగామ తాంసి, భీంపూర్ మండలంలోని పిప్పలకోటి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రైతులకు సరిపడా ఎరువుల అందించాలి



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మార్క్ఫెడ్ ద్వారా రైతులకు సరిపడా ఎరువులను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకి సకాలంలో ఎరువులు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు ఆనంద్ రావ్, బండు, రాము, జయబాయి, రంభబాయి, చిత్రు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన జామా మసీద్ సభ్యులు



**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్‌ను జామా మసీద్ సభ్యులు సన్మానించినారు. ఖానాపూర్ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో జామా మసీద్ అధ్యక్షులు మహ్మద్ జహీర్ అహ్మద్, కోశాధికారి మునీర్ ఉద్దీన్, సభ్యులు నసూరుల్లా ఖాన్, మొహమ్మద్ సాజిద్, సయ్యద్ జియా, షేక్ షాకీర్, అబ్దుల్ మొయిన్‌లున్నారు.

## కార్మికులపై యాజమాన్యం చిన్నచూపు

**మంచిర్యాల, జూలై 2 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంపూర్ ఏరియాలో ఆరు నెలలకు ఒకసారి ఇవ్వవలసిన బూట్లు నాణ్యమైనవి ఇవ్వడం లేదని, వాటితో పాటు సాక్సులు ఇవ్వాల్సి ఉండగా అవి స్టాక్ లో లేవని, వస్తే ఇస్తామని చెబుతూ దాటవేయడం సరైన పద్ధతి కాదని సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ విమర్శించారు. గత ఎన్నికల్లో బాట కంపెనీ బూట్లు ఇప్పిస్తామని చెప్పిన గుర్తింపు సంఘం ఇప్పటివరకు ఇప్పించలేదన్నారు. భవిష్యత్తులో గుర్తింపు సంఘంకు బంగపాటు తప్పదని విమర్శించారు.

# నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**




**బెజ్జూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బుధవారం బెజ్జూర్, కౌటాల, చింతలమానేపల్లి, సిర్పూర్ (టీ) పోలీస్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డీఎస్పీ రామానుజన్, కౌటాల సిఐ రమేష్, కౌటాల ఎస్సై విజయ్, బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.

# డిజిటల్ పోలీసులుగా పని చేయాలి

**ప్రజల భద్రతకు నిత్యం పోలీసుల కృషి**
**నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల**
**పోలీసులకు ట్యాబ్లు, కెమెరాలు పంపిణీ**



**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

డిజిటల్ యుగంలో పోలీసులు చాకచక్యంగా డిజిటల్ పోలీసులుగా పని చేయాలని నిర్మల్ జిల్లా ఎస్.పి జానకి షర్మిల అన్నారు. భైంసా పట్టణంలోని ఎస్.పి క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు, నిత్యం పోలీసులు నిర్వహించే బ్లూ కోర్టు, 100 డయల్ స్పందన, ట్రాఫిక్ చలాన్ల జారీ మరియు రాత్రిపూట తిరిగే నేర అనుమానితుల ధృవీకరణ వంటి కార్య క్రమాల్లో సమర్థవంతంగా ఉపయోగించేం- దుకు ఆధు నిక సాంకేతికతో కూడి న ట్యాబ్ లను, కొత్త కెమెరాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ... నేటి యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి రంగాన్ని ఆధిపత్యంగా మారుస్తోంది. ముఖ్యంగా ప్రజల భద్రతకు నిత్యం పనిచే స్తున్న పోలీస్ విభాగం కూడా ఈ మార్పు లకు అనుగుణంగా అభివృద్ధి చెందుతోంద న్నారు. ఈ ట్యాబ్ల తో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని తక్షణమే పొందే అవకాశం లభిస్తుం దనీ, 100 డయల్ కాల్స్కి తక్షణ స్పందన, బాధితుల సమాచార నమోదు, సంఘటన స్థలానికి సమీప పోలీసు బృందాన్ని గుర్తించడం వంటి అనేక కార్యకలాపాలు మరింత వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వ హించబడతాయన్నారు. కార్యక్రమంలో సిఐలు గోపీనాథ్, మల్లేష్, ఎస్సైలు అశోక్, పెర్సిస్, అశోక్, శ్రీని వాస్, నవనీత్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సుప్రియ, హనుమండ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్యకు సన్మానం



**బెజ్జూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో బెజ్జూరు మండలంలోనె అత్యంత మారుమూల ప్రాంతమైన సోమిని, ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు)సోమిని,ఈ విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను,,మరియు ప్రధానోపాధ్యాయులు గా బాధ్యత నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంద్రం. బిక్షమయ్య ని ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా, ఐటీడీఏ ప్రాజెక్ట్ అదికారి సన్మానించడం జరిగింది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పెట్ వీధిలోని ఒక ఇంటిలో పేకాడుతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు బుధవారం నిర్మల్ టౌన్ పోలీసులు దాడి చేశారు. ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న పదిమంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి వద్ద నుండి లక్ష 98 వేల రూపాయల నగదు, 8 సెల్ ఫోన్లు, మూడు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ

**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా మద్యమిక విద్యా అధికారి జాదవ్ పరశురాం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి అన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించే నీట్, ఐఐటి, క్లాట్ పోటీ పరీక్షలకు ప్రభుత్వం ఆన్లైన్ కోచింగ్ ఏర్పాటు చేసిందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు సంతోష్ రెడ్డి, జాకబ్, బాపు, సుభాష్ తదితరులున్నారు.

## బెల్లంపల్లి పట్టణ సమస్యలను పరిష్కరించాలి

**బెల్లంపల్లి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డులలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బెల్లంపల్లి పట్టణ సిపిఐ కార్యదర్శి తాడేపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డులలో ఉన్న పలు వార్డులలో రోడ్లు బాగు చేయాలని, రోడ్డులేని చోట కొత్తగా రోడ్లు వేయాలని, మంచినీరు ప్రతిదినం ఇవ్వాలని, కాంటా నుండి కాల్టెక్స్ పై ఓవర్ వరకు రోడ్డు వెడల్పుతో ఉపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని బజార్ ఏరియాలో వెహికల్ పార్కింగ్ స్థలమును ఏర్పాటు చేయాలని, బజార్ ఏరియాలో ఇరుకు గల్లీలలో మెట్లు గద్దెలు నిర్మించినవాటిని తొలగించాలని, బెల్లంపల్లి మాస్టర్ ప్లాన్ ప్రకారం గల్లీలలో రోడ్డు వెడల్పులు చేయాలని విన్నవించారు. దీంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా బెల్లంపల్లికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య , బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సహాయ కార్యదర్శి అంబేద్కర్, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎప్పటికైనా సీఎం అవుతా

### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**(ప్రభాత సమాచారం, వెబ్ డెస్క్)**

ఇంకో పదేళ్లకో, పదిహేనేళ్లకో, ఎప్పటికైనా తాను ముఖ్యమంత్రి అవుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'మీరు సీఎం అవుతారా?' అన్న ప్రశ్నకు కవిత ఈ సమాధానం ఇచ్చారు. ఎవరైనా రాజకీయాల్లో వ్యక్తిగతంగా ఎదగాలనే కోరుకుంటారని కవిత వ్యాఖ్యానించారు. ఇక బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ అడిగితే కేసీఆర్ ఎందుకు ఇవ్వలేదో అర్థం కాలేదన్నారు. ఈసారి అధికారంలోకి వస్తే తప్పకుండా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు.

### రైతుల పెట్టుబడి

## సాయాన్ని అడ్డుకోవద్దు

### బ్యాంకర్లకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచన



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టుకుంటున్న సమయంలో బ్యాంకర్లు పెట్టుబడి సాయాన్ని ఆపవద్దు అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలిలోని బ్యాంకులో రైతులకు పడ్డ రైతుభరోసా డబ్బులను అప్పుకింద కట్ చేసుకుంటున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం రైతులతో కలిసి బ్యాం కును సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడి రైతు భరోసా, ఉపాధి హామీ డబ్బులను అప్పుల కింద కట్ చేయవద్దని ఇటీవల బ్యాంకర్ల సమావేశంలోని నిర్ణయించారని అధికారుల కు ఎమ్మె ల్యే తెలిపారు. ఇలాంటి చర్యలు తీసుకుంటే సంబంధిత బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండల అధ్యక్షులు దయాకర్, శ్రీకాంత్, అశోక్, ఆశన్న పాల్గొన్నారు.

### ఫిలిప్పీన్స్‌లో గుండెపోటుతో

## వైద్య విద్యార్థి దుర్మరణం



**కామారెడ్డి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఫిలిప్పీన్స్‌లో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ కామారెడ్డికి చెందిన 23 ఏళ్ల వైద్య విద్యార్థి వడ్ల యోగి గుండెపోటుతో మృతి చెందాడు. వైద్య విద్య అభ్యసించడం కోసం ఫిలిప్పీన్స్ వెళ్లిన అతను అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. పుట్టినరోజు నాడే యోగి మరణించడంతో అతడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేలా చొరవ చూపాలని కోరారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు



**లక్షెట్టిపేట, జూలై 2 (ప్రభాత సమాచారం)**

పాఠశాల, కళాశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు విద్యార్థులకు సూచించారు. లక్షెట్టిపేట పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలను డీపీవో బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ పాఠశాల దేవాల యంలాంటిదని దీన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని సీజనల్ వ్యాధులు కూడా రావన్నారు. చిత్తు కాగితాలను ఎక్కడపడితే అక్క డ పడేయకూడదని ప్రతీ తరగతి గదిలో తప్పకుండా చెత్తబుట్టను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పాఠశాల, కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనం తరం పాఠశాల మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి పరి శుభ్రతపై నిర్వహకులకు పలు సలహాలు సూచనలు అందజేశారు.

# రిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్సలు

### నాలుగు క్రిటికల్ క్యాన్సర్ ఆపరేషన్లను సక్సెస్ చేసిన వైద్య బృందం...
### వివరాలు వెల్లడించిన రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదిలాబాద్‌లో ఏర్పాటైన రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇటీవల అరుదైన శత్ర చికిత్సలు చేస్తూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతోందని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి లో అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తాజాగా ఆసుపత్రిలో నలుగురికి అన్నవాహిక క్యాన్సర్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం రిమ్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు వైద్యులతో కలిసి ఆయన మాట్లాడారు. సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో ఓ క్యాన్సర్ పేషంట్ ఒక ఊపిరితిత్తును స్తంభింప చేసి, కడుపులో నుండి ఏకంగా అన్నవహికను తొలగించి, పెద్ద సంచిని అన్నవాహికగా మార్చడం జరిగిందని, తిరిగి పేషంట్ ను యధావిధి పరిస్థితికి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్సలు ఆరునెలల కాలంలో దాదాపు మూడు వందలకు పైగా చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని విభాగాల్లోనూ అరుదైన శస్త్ర చికిత్సలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో ఆర్.ఏం.ఓ చంపత్ రావు, వైద్యులు జక్కుల శ్రీకాంత్, దేవిదాస్, సత్యనారాయణ, బండారి నరేందర్, హిమాని, సతీష్, కార్తీక్, విజయ్ మోహన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

## పనులు వేగవంతం చేయాలి

**కెరమెరి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి బుధవారం తెలిపారు. జిల్లాలోని కేరమేరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో ఇందిరమ్మ నిర్మాణ స్థితిగతుల వివరాలను తెలుసుకున్నారు.

## కనకదుర్గ దేవిని దర్శచుకున్న జడ్జీ యువరాజ్

**రెబ్బెన, జూలై 2 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలోని అమ్మవారిని సబ్ కోర్టు జడ్జి యువరాజ్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవర వినోద్ ప్రత్తేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.



# వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్

**సారంగాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వాహనాలను తనఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. బాధ్యతగా ప్రతినెల ఐదు మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు.




## మందమర్రి ఏరియాలో 69 శాతం బొగ్గు ఉత్పత్తి

**మందమర్రి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలో జూన్ లో 69 శాతం బొగ్గు ఉత్పత్తి అయినట్లు ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. బుధవారం జీఎం ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కేకే 5 గనిలో 17, 524 టన్నులు, కాసిపేట గనిలో 13, 735 టన్నులు, కాసిపేట 2 గనిలో 11, 450 టన్నులు, శాంతిఖనిలో 6, 361 టన్నులు, కేకే ఓసిలో 1, 04, 529 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని వెల్లడించారు.



## ఆధునిక సాగుతో అధిక లాభాలు

**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అర్టికల్చర్ ఏ ప్రేమ్ సింగ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆయన బుధవారం సాయంత్రం ఆయా ప్రాంతాలలో పర్యటించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సాగు పద్ధతులపై దిశ నిర్దేశం చేశారు. ఇందులో పలువురు ఉన్నారు.





# సరిపడా యూరియా ఉంది..
# రైతులు ఆందోళన చెందవద్దు

**ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**

**నెన్నెల, జూలై 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన అన్నారు. రైతు లు యూరియా కోసం ఆందోళన చెందవద్దని సూచించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులు, గోదాములను బుధవారం ఆమె ఆకస్మి కంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని విత్తనాలు, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా రైతాంగం ప్రస్తుతం విత్తనాలు వేసుకుంటున్నారని, ఇప్పటికిప్పుడు పంటలకు యూరియా అవసరం లేదన్నారు. దారులులేని రైతులు చేలల్లో నిల్వ చేసుకునేందుకు యూరియా కోసం ఎగబడుతుండటంతో పంపిణీలో గందరగోళం నెలకొంటుందన్నారు. ఇండెంట్ ప్రకారం అన్ని మండలాలకు సరిపడా ఎరువులు సరఫరా చేస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఏడు వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, మరో ఐదు వేల మెట్రిక్ టన్నులు త్వరలో వస్తుందన్నారు. సహకార సంఘాలతో పాటు, ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా, డీఏపీ అందుబాటులో ఉంద న్నారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. ఆమె వెంట భీమిని ఏడీఏ సురేఖ, ఏవో పుష్పాల సృజన ఉన్నారు.

**ఈ-పాస్ ద్వారానే పంపిణీ చేయాలి....**

ఎరువులను ఈ-పాస్ ద్వారానే పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన అన్నారు. నెన్నెల రైతువేదికలో డీలర్లకు ఈ-పాస్ యంత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు పాత వాటి స్థానంలో కొత్త మెషిన్లు అందజేస్తున్నామన్నారు. రైతుల ఆధార్ నంబరుతో పాటు, కొను గోలు చేసిన ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు యంత్రంలో నమోదు చేయాలని సూచించారు. నూతన విధానం ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, ఎరువులు పక్కదోవ పట్టే అవకాశం లేదన్నారు. రైతులకు ప్రభుత్వ ఆమోదిత విత్తనాలను అమ్మి.. విధిగా పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని సూచించారు. దుకాణం ఎదుట ధరలు, ఎరవుల స్టాక్ వివరాలను తెలిపే బోర్డులను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. భీమిని ఏడీఏ సురేఖ, టెక్నికల్ ఏవో శ్రీనివాస్, నెన్నెల, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## హెడ్ కుక్ పోస్టుల భర్తీకి
# దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఎం దత్తుమూర్తి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి 18 నుండి 45 సంవత్సరం లోపు మహిళలు మాత్రమే అర్హులని, అభ్యర్థులు స్థానికులుగా నిర్ధారిస్తూ తహసిల్దార్ జారీ చేసిన నివాస పత్రం కలిగి ఉండాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తు పత్రాన్ని అన్ని ధృవపత్రాలు, ఆధార్ కార్డును జతపరిచి ఈనెల 2 నుండి 7వ తేదీ వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# 197 మొబైల్ ఫోన్లు అప్పగింత



**మందమర్రి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరగాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి అన్నారు. చోరీకి గురైన ఏడు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాటిని సీఐతో పాటు ఎస్ఐ రాజశేఖర్ బాధితులకు అప్పగించారు. అప్పగించిన ఫోన్ల విలువ లక్ష ఉంటుందన్నారు. తమ సిబ్బంది కృషితో ఇప్పటివరకు మందమర్రిలో 197 ఫోన్‌లను అప్పగించినట్లు పేర్కొన్నారు.

# మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలి

**పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ గోపాల్ పటేల్**



**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

జులై 4వ తేదీన హైదరాబాద్‌లో గ్రామస్థాయి నుండి మండల స్థాయి నాయకుల సమావేవానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్య క్షులు మల్లికార్జున ఖర్గే రానున్నట్లు, ఈ సభకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ గోపాల్ పటేల్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు దయానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, ఏఎంసి చైర్మన్ పడిగెల భూషణ్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, పెంబి మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్, సౌకత్ పాషా, మాజీ కౌన్సిలర్లు కిషోర్ నాయక్, జన్నారపు శంకర్, పరిమి సురేష్, నాయకులు జంగిలి శంకర్, అమంద శ్రీను, రాజు నాయక్, మడిగెల గంగాధర్, సయ్యద్ జియా, శెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**నెన్నెల, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం జోగపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. నెన్నెల పోలీసులు తెలిపిన ప్రకారం.. సిరివంచ పెంటుపాకు గ్రామానికి చెందిన బోయ నవీన్(23) బైక్ పై అత్తగారింటికి వస్తూ వేగంగా వచ్చి కరెంట్ స్తంభానికి ఢీకొని మృతి చెందాడు. 20 రోజుల క్రితం తన భార్య మాధురి ఆరోగ్యం బాగాలేక పుట్టింటికి వెళ్లింది. భార్యను తీసుకువెళ్లడానికి నవీన్ బైక్‌పై అత్తారింటికి వెళుతున్న క్రమంలో జోగాపూర్ బ్రిడ్జికి సమీపంలోని కరెంటు స్తంభానికి బైక్ ఢీకొని తలకు బలమైన గాయమై నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య మాధురి ఫిర్యాదు మేరకు నెన్నల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# హాజీపూర్‌లో రోడ్డు ప్రమాదం



**మంచిర్యాల, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం రాపల్లి స్టేజ్ వద్ద బుధవారం యాక్సిడెంట్ జరిగింది. మల్యాల కిరణ్ అనే వ్యక్తి కారును అతివేగంగా నడపడంతో కార్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కరెంట్ మూగజీవాల మృతి

**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

కరెంట్ షాక్ తగిలి ఓ ఆవు, ఎద్దు మృతి చెందిన ఘటన తానూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఝరి (బి)గ్రామానికి చెందిన గుర్ల శ్రీనివాస్‌కు చెందిన ఒక ఆవు ఒక ఎద్దు కరెంట్ ప్రమాదానికి గురై మృతి చెందాయి. వీటి రెండిటి వ్యయం దాదాపు ఒక లక్ష రూపాయలు ఉంటుందని, సంబంధిత విద్యుత్ అధికారులు ప్రభుత్వంనుండి నష్ట పరివారం అందియాల్సిందిగా బాధిత రైతు వేడుకుంటున్నారు.



# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి




**బెల్లంపల్లి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలంటూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికుల సైతం పాల్గొనాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం రోజు ఖైరిగూడ ఉపరితల గని పై కార్మిక సంఘాల ఐక్య వేదిక గేటు మీటింగ్ నిర్వహించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం ను చేయాలని పిలుపునిచ్చారు.సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని,కార్మిక చట్టాలరద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై జరుగుతున్నదే సార్వత్రిక సమ్మె అన్నారు. మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని, ఉపాధి అవకాశాలను కల్పించాలని,8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలుచేయాలనీ డిమాండ్ చేశారు. సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కైరిగూడ ఓపెన్ కాస్ట్ గేట్ మీటింగ్లో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు బెల్లంపల్లి ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ పత్యం, నాయకులు రాజబాబు ,శివ ప్రసాద్. ఐఎఫ్‌టియు రాష్ట్ర ఎండి చాంద్ పాషా, పి శ్రీనివాస్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మణిరాం సింగ్ , నాయకులు మేకల రాజయ్య, ఏం తిరుపతి, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.



# కవ్వాల్‌లో వృక్ష విలాపం

- కవ్వాల్‌లో టేకు చెట్ల నరికివేత
- అర్థరాత్రి టేకు కలప స్మగ్లింగ్
- రూ. లక్షలు విలువైన కలప మాయం
- పట్టించుకోకపోతే ఉన్న టేకు చెట్లు కనుమరుగు

**జన్నారం, జూలై 2 (ప్రభాత సమాచారం)**

జన్నారం అటవీ డివిజన్‌లోని కవ్వాల్ సెక్షన్ పరిధిలో విలువైన టేకు చెట్లు నరికివేతకు గురయ్యాయి. కలప స్మగ్లర్లు గుట్టు చప్పుడు కాకుండా కవ్వాల్ బీట్ బోడగుట్ట ప్రాంతంలో మూడు టేకు చెట్లను నరికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే సంఘటన జరిగి వారంరోజులైనా అటవీ శాఖ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. బుధవారం అడవికి వెళ్లిన ఓ వ్యక్తి గమనించడంతో విషయం బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి నరికివేతకు గురైన చెట్ల కొలతలు సేకరించారు.

### సస్పెండ్ చేస్తున్నా మార్పురాని వైనం..

కవ్వాల్ సెక్షన్ పరిధిలో పనిచేసే అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నట్లు ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది. రాత్రి వేళ పెట్రోలింగ్ నిర్వహించకపోవడం, సిబ్బంది స్థానికంగా ఉండక పోవడం వల్లే స్మగ్లర్లు దుశ్చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రేంజ్ అధికారి శ్రీనివాస్ రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించి అడపాదడపా తనిఖీలు చేయడంతో స్మగ్లర్లు కాస్త వెనక్కి తగ్గారు.



ఈ విషయమై ఇందనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్‌ను వివరణ కోరగా కలప స్మగ్లర్లు 3 టేకుచెట్లను నరికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 1.15 లక్షలు ఉంటుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఘటనపై విచారణ జరుపుతున్నామన్నారు. బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలి



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మండలస్థాయిలో ఇసుక బజార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా జరిగేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. ఇందులో గ్రౌండ్ వాటర్ ఏడీ శ్రీవల్లి, మైనింగ్ ఏడీ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రాజేందర్, పీఆర్, ఆర్అండ్ ఈఈలు రాథోడ్ శివరాం, నర్సయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రణయ్ పాల్గొన్నారు.

## పలు మండలాల్లో భారీ వర్షం

**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు లక్షెట్టిపేట, వివిధ మండలాల్లో భారీ వర్షం కురిసింది. బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం, దస్తూరాబాద్, జన్నారం, లక్షెట్టిపేట పరిధిలోని లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో అరగంటకు పైగా భారీ వర్షం పడింది. దీంతో కొన్ని మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు చోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి.

# భూ భారతి దరఖాస్తులు పరిష్కరించాలి

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా అందిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ దరఖా స్తుపై నిష్పక్షపాతంగా స్పందించాలన్నారు. వాటిని భూరికార్డులతో సరిపోల్చి, పూర్తి స్థాయిలో ధ్రువీకరించిన తర్వాతే తగు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇందులో అదనపుకలెక్టర్ శ్యామలాదేవి, ట్రెయి నీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్డీవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు 20,408 మెట్రిక్ టన్నుల యూరియా



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 17వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 20,408 మెట్రిక్ టన్నులు జిల్లాకు వచ్చిందని పేర్కొన్నారు. ఇందులో నుంచి 10,222 మెట్రిక్ టన్నులను ప్రాథమి కసహకార సంఘాలు, డీలర్లకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు.




## విద్యాప్రమాణాల మెరుగుకు ప్రత్యేక ప్రణాళిక

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

గిరిజన విద్యా ప్రమాణాల మెరుగు పరచడానికి ఐటీడీఏ ఎడ్యుకేషన్ విజయ్-2035 ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం పీఎంఆర్సీ ఉట్నూర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల సమావేశానికి హాజరై మాట్లాడారు. రాబోయే పదేళ్లలో డ్రాపౌట్లు లేకుండా వందశాతం విద్యార్థుల నమోదుతో నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పది రోజుల్లో ఆశ్రమ పాఠశాలలకు 80 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఐటీడీఏ ఎడ్యుకేషన్ విజన్ 2035 లోగో ప్రతులను ఆవిష్కరించారు. గతేడాది పదో తరగతిలో వందశాతం ఫలి తాలు సాధించిన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీడీలు జాదవ్ అంబాజీ, రమాదేవి, డీటీడీవో జనార్దన్, ఏసీఎంవోలు జగన్, ఉద్దవ్, శివాజీ, జీజీడీవోలు చాయ, శంకుంతల, జిల్లా క్రీడా అధికారి పార్థసారథి పాల్గొన్నారు.

## సమావేశాన్ని విజయవంతం చేయండి

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఈనెల 4న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి , కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అడిషనల్ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ముఖ్యమని, అందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.



# గ్రామ్ నిరీక్షణ సంస్థను కాపాడదాం

**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండల కేంద్రం లోని గ్రామ్ నిరీక్షణ సంస్థ ఆస్తులను కాపాడు కోవాలని వికలాంగుల సంఘం జిల్లా నాయకులు బురుగుల రాజు, జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ వికలాంగుల కోసం ఏర్పాటైన సంస్థలో అనేక అవినీతి, అక్రమాలు, కొనసాగుతున్నాయి అని ఆరోపించారు. గ్రామ నిరీక్షణ స్వచ్ఛంద సంస్థ కు వచ్చే లాభ, నష్టలు పై బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో చర్చించడం లేదు అని ఆరోపించారు. ఆ సంస్థ డైరెక్టర్ కమిటీ సభ్యుల తీర్మానం లేకుండా బిల్డింగులను కూల్చి, చెట్లను నరికి వేశారని ఆరోపించారు. గ్రామ అభ్యుదయ మండలి భూములు కెనాల్ ద్వారా భూమి కోల్పోతే నిధుల లెక్క చెప్పడం లేదని ఆరోపించారు. భూములను అమ్మే ఊహగానాలు పలు అనుమానాలకు దారితిస్తుందని గ్రామం నిరీక్షణ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ భూమి అనేక ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్న దాన్ని పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు విక్రయించకుండా ఆ యొక్క సంస్థ ఆస్తులను కాపాడుకోవడం కోసం వికలాంగులు దేనికైనా సిద్దంగా వున్నారని తెలియజేస్తామని వెల్లడించారు .వికలాంగుల భవిష్యత్తు కోసం సంస్థ అక్కడ వికలాంగులకు అవసరమైన పనిముట్ల కేంద్రాలు, చిన్న పరిశ్రమలు, ఉత్పత్తి అయ్యో కేంద్రాలను ఏర్పాటు చేసి వికలాంగులను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతున్నారు.లేని యెడల భవిష్యత్తు లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల సంఘం నాయకులు భోజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఏపీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'హరిహర వీరమల్లు' ట్రైలర్ రేపు విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో పవన్ చిత్రబృందంతో కలిసి ముందుగానే ట్రైలర్ వీక్షించారు. అనంతరం డైరెక్టర్ జ్యోతికృష్ణను.. 'చాలా కష్ట పడ్డావు' అంటూ అభినందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను జ్యోతికృష్ణ తన ఎక్స్ లో పంచుకున్నారు. ట్రైలర్ చూసిన తర్వాత పవన్ కూడా ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయారు అని ఆనందం వ్యక్తం చేశారు. 'హరిహర వీరమల్లు' ట్రైలర్ రేపు ఉదయం 11 గంటలకు విడుదల కానుంది. దాదాపు రెండేళ్ల క్రితం మొదలైన ఈ ప్రాజెక్ట్ పవన్ రాజకీయాలతో బిజీగా ఉండడంతో ఆలస్యమవుతూ వచ్చింది. పలు సార్లు వాయిదా పడిన తర్వాత ఎట్టకేలకు ఈనెల 24న విడుదలకు సిద్ధమైంది. ఇందులో నిధి అగర్వాల్ కథానాయికగా నటించగా.. విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త, అనుపమ్‌ఖేర్, బాబీ దేవోల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్ ఫ్యాన్స్ లో ఆసక్తిని పెంచాయి. అలాగే పవన్ పాడిన 'మాట వినాలి' సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అయ్యింది. పవన్ గొంతుతో సాగిన ఈ పాట ఫ్యాన్స్ లో ఫుల్ జోష్ నింపింది.

## 'అఖండ'లో బజరంగీ భాయిజాన్ చైల్డ్ ఆర్టిస్ట్!

బాలయ్య-బోయపాటి కాంబోలో రాబోతున్న 'అఖండ 2' నుంచి మరో అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా సల్మాన్ ఖాన్ "బజరంగీ భాయిజాన్" సినిమాలో మున్నీ పాత్రలో నటించిన చైల్ ఆర్టిస్ట్ హర్షా లి మల్హోత్రా నటిస్తున్నట్లు ప్రకటించారు. అఖండ 2 లో హర్షా లీ 'జనని' కీలకమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ లో ఆమె పోస్టర్ విడుదల చేశారు. ఈ వార్త సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. బజరంగీ భాయిజాన్ లో మున్నీ పాత్రలో తన అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న హర్షా లీ.. 'అఖండ' లో ఎలా కనిపించబోతుందా అని ఆసక్తిగా ఉన్నారు ప్రేక్షకులు. హర్షా లీ పాత్ర బాలయ్య అఘోర పాత్రకు కథకు మధ్య ఒక బలమైన బంధాన్ని ఏర్పరుస్తుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కులూమనాలీలో ఈ పాప పై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించినట్లు సమాచారం. ఆమె నటన, బాలయ్య పవర్ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలగలిసి సినిమాకు ఒక కొత్త డైమెన్షన్‌ను ఇస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. 'అఖండ 2' ఈ ఏడాది సెప్టెంబర్ 25న దసరా కానుకగా థియేటర్స్ లో విడుదల కానుంది. ఇందులో బాలయ్య రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారు. సంయుక్త మీనన్, ప్రగ్య జైస్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా.. హీరో ఆది పినిశెట్టి విలన్ గా చేస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా మరో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు టాక్. 14 రీల్స్ బ్యానర్ పై బాలకృష్ణ కుమార్తె తేజశ్విని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. పార్ట్ 1 సూపర్ హిట్ కావడంతో పార్ట్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి.








## 'రామాయణం' ఫస్ట్ గ్లింప్స్ కి ముహూర్తం ఫిక్స్!

రణబీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'రామాయణం' సినిమాపై రోజురోజుకు అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. అయితే తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా మొదటి భాగం షూటింగ్ పూర్తయినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ మేరకు జులై 3న మూవీ గ్లింప్స్, టైటిల్ లోగోను కూడా విడుదల చేయనున్నట్లు సమాచారం. దీంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బెంగళూరులో జరగనున్న భారీ ఈవెంట్ లో గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేయనున్నారని టాక్. ఈ ఈవెంట్ కి చిత్రబృందమంతా హాజరుకానున్నారు. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రముఖ సినీ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ ట్వీట్ ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే గ్లింప్స్ వీడియోతో పాటు 7 నిమిషాల 'విజన్ షోరీల్'ని చూసిన ఆయన సోషల్ మీడియాలో తన రియాక్షన్ పంచుకున్నారు. తరణ్ ఆదర్శ్ ఇలా రాశారు.. జై శ్రీరామ్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇతిహాసం "రామాయణం" మొదటి గ్లింప్స్‌తో పాటు 7 నిమిషాల విజన్ షోరీల్‌ను ఇప్పడే చూశాను. ఈ అద్భుతమైన కథ గ్లింప్స్ మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది!. 'రామాయణం' కేవలం ఈ రోజు కోసం తీసిన సినిమా కాదు, భవిష్యత్ తరాల కోసం కూడా... బాక్సాఫీస్ తుఫాను రాబోతోంది! చిత్రబృందానికి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ ట్వీట్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. నితీష్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా నటించారు. అలాగే సన్నీడియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా, లారా దత్త కైకేయిగా, రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖగా, కాజల్ అగర్వాల్ మండోదరిగా కనిపించనున్నారు. 'రామాయణం' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం 2026 దీపావళికి, రెండవ భాగం 2027 దీపావళికి విడుదల కానున్నాయి. ఆస్కార్ విజేత VFX స్టూడియో DNEG ఈ సినిమా విజువల్స్ కోసం పనిచేసింది. ఇది భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## ఆకుపచ్చ చీరలో మౌని గ్లామర్ షో!

బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ మరోసారి గ్లామరస్ ఫొటో షూట్ తో నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించింది. నాజూకూ నడుమందాలతో ఈ ముద్దుగుమ్మ ఫోజులు ఫిదా చేస్తున్నాయి. ఈ పిక్స్‌పై మీరూ ఓ లుక్కేయండి. టీవీ సీరియల్ తో కెరీర్ మొదలు పెట్టిన మౌని రాయ్ బ్రహ్మాస్త్ర, కేజీఎఫ్ వంటి చిత్రాలతో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది. కేజీఎఫ్ హిందీ వెర్షన్ లో స్పెషల్ సాంగ్ లో మెరిసి కుర్రకారును ఫిదా చేసింది.సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ కనిపిస్తుంటుంది ఈ ముద్దుగుమ్మ. తరచూ గ్లామరస్ ఫొటో షూట్లతో నెట్టింట వైరలవుతుంటుంది. తాజాగా ఆకుపచ్చ చీరలో నాజూకూ నడుమందాలను ప్రదర్శిస్తూ ఈ ముద్దుగుమ్మ స్టన్నింగ్ ఫోజులు కుర్రాళ్ళ చూపుతిప్పేస్తున్నాయి. ఈ పిక్స్ చూసినవారంతా స్టన్నింగ్, బ్యూటిఫుల్ అంటూ ఫైర్ ఈమోజీలతో కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటివరకు బాలీవుడ్ సినిమాలతో అలరించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు తెలుగులో కూడా సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాలో మౌని స్పెషల్ సాంగ్ కోసం ఎంపికైనట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ పాటలో మౌనిరాయ్ తన గ్లామర్, ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్ తో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది. మౌని "క్యూంకీ సాస్ భీ కభీ బహు థీ" సీరియల్ తో కెరీర్ స్టార్ చేసింది. ఆతర్వాత 'నాగిని' సీరియల్ ఆమెకు దేశవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చిపెట్టింది. ప్రస్తుతం మౌని హిందీలో 'సలాకార్', 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' సినిమాలు చేస్తోంది.



# వానొచ్చే.. రైతన్న మురిసే



▪ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఎండలకు వాడిపోయి నేలవాలిన పత్తి మొక్కలకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రాణం పోసినట్లయింది. నేలవాలిన పత్తి మొక్కలు వర్షపు చినుకులకు నిగనిగ లాడుతున్నాయి. ఇంతకాలం వానల కోసం వేచిచూసిన రైతులు సాగు చేసే సమయం దాటిపోతుందని వరుణుడిపై భారం వేసి జూన్ మొదటి వారంలోనే విత్తనాలను విత్తారు. విత్తనాలు విత్తిన తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. దీనికి తోడుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. విత్తిన విత్తనాలు మాడిపోవడంతో కొన్నిచోట్ల రైతులు రెండవ సారి పత్తివిత్తనాలను విత్తారు. అప్పుడప్పుడు వర్షాలు కురిసినా పంటలకు పెద్దగా లాభం జరగలేదు. దీంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది. వర్షాల కోసం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు ప్రాణం పోసినట్లయింది. కురుస్తున్న వర్షాలతో రైతుల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.**

- ఊపిరి పోసిన వాన ▪ విత్తనానికి పునరుజ్జీవం
- మెట్ట, వాణిజ్య పంటలను బతికించిన వర్షం..
- పత్తి, సోయాలపై రెట్టింపైన ఆశలు
- ఊపందుకున్న వరి నాట్లు
- వర్షంతో అన్నదాతల్లో సంబురం
- పత్తిచేలకు ప్రయోజనకరంగా మారిన వానలు
- పలు ప్రాంతాల్లో అలుగులు పోసిన చెరువులు
- సాగు పనుల్లో బిజీ అవుతున్న రైతులు

నిన్న, మొన్నటి వరకు సాగుపై అన్నదాతల్లో నెలకున్న ఆందోళనపై రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం ఆశలు రేకెత్తించింది. ఈనెల మొదటి వారంలో కురిసిన వర్షాల కారణంగా జిల్లాలో పత్తి, సోయా పంటలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేశారు. గతేడాది కన్నా ఈసారి నైరుతి రుతు పవనాలు ముందుగానే వస్తాయని వాతావరణ నిపుణులు పేర్కొనడమే కాకుండా, దానికి అనుగుణంగా వర్షాలు కురియడంతో రైతులు మురిసిపోయారు.

ఆ వర్షాలను చూసి పంటలను కాస్త ముందుగానే వేశారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను అప్పటి వరకు ఖాతాల్లో జమ చేయనప్పటికీ, రైతులు అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేశారు. అప్పులతో కొనుగోలు చేసిన విత్తనాలను నాటిన రైతులు వర్షాలపై పెట్టుకున్న ఆశలు దోబూచులాడాయి. మొదట్లో ఒకటి, రెండు రోజులపాటు కురిసిన వానలు.. ఆ తర్వాత ముఖం చాటేయడంతో రైతుల్లో ఆందోళన తీవ్రమైంది. రెండు, మూడు రోజుల క్రితం వరకు కూడా జిల్లాలో చినుకు జాడ లేకపోవడంతో అప్పటికే వేసిన పత్తి, సోయా విత్తనాలు మొలకెత్తక భూమిలోనే మగ్గిపోవడంతో దిలావర్‌పూర్ మండలంలోని కొంతమంది రైతులు మరోసారి విత్తనాలు వేసేందుకు ట్రాక్టర్లతో దున్ని భూమిని సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురిసిన వాన రైతులకు కొంతమేర ఊరటనిచ్చింది. ఈ వర్షంతో పత్తి, సోయా విత్తనాలు పునరుజ్జీవం పోసుకోనున్నాయి. ఇప్పటికే మొలకెత్తి బలహీనంగా ఉన్న మొక్కలు ఎదిగేందుకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో వచ్చే మూడు,నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వా తావరణ శాఖ ప్రకటించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

ఈ వానకాలంలో జిల్లా వ్యాప్తంగా సోయా, పత్తి పంటలు పెద్ద మొత్తంలో సాగవుతాయని వ్యవసాయశాఖ రూపొందించిన ప్రణాళికలో పేర్కొన్నది. ఇందుకు అనుగుణంగా 1.50 లక్షల ఎకరాల్లో ప త్తి, 1.20 లక్షల ఎకరాల్లో సోయా సాగవుతాయని అధికారులు అంచనాలు రూపొందించారు. ఈ మేరకు రైతులు ఇప్పటికే 1.10 లక్షల ఎకరాల్లో పత్తి, 80 వేల ఎకరాల్లో సోయా సాగు చేశారు. అయితే రెండు రోజుల క్రితం కురిసిన వర్షం పత్తి, సోయాతోపాటు ఇతర పంటలకు జీవం పోసింది. వర్షం కారణంగా రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.

**వానకాలం పంటల ప్రణాళిక...**

ఈ వానకాలంలో పండించే పంటలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మే నెలలోనే ప్రణాళిక రూపొందించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 4.30 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేసి, అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలను సిద్ధం చేశారు. ము ఖ్యంగా మార్కెట్‌లో నకిలీ విత్తనాల అమ్మకాలు జరగకుండా తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయశాఖ, పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా వరి, కంది, పెసర, మినుముల విత్తనాలను రైతులకు అందుబా టులో ఉంచారు. జిల్లాలో ఈసారి వానకాలానికి మొత్తం 4.30 లక్షల ఎకరా ల్లో పంటలు సాగవుతాయని అం చనా వేయగా, ఇందులో 1.50 లక్షల ఎకరా ల్లో పత్తి, 1.20 లక్షల ఎకరాల్లో వరి, లక్ష ఎకరాల్లో సోయా, 10 వేల ఎకరాల్లో కందులు, 30 వేల ఎకరాల్లో మక్క, 15 వేల ఎకరాల్లో పసుపు సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. అలాగే మరో ఐదు వేల ఎకరాల్లో మినుములు, పెసర్లు, ఇతర పంటలు సాగవుతాయని పేర్కొన్నారు. అయితే ఈసారి కూడా వరి సాగును తగ్గించి, పత్తి పంటతోపా టు మార్కెట్‌లో డి మాండ్ ఉన్న పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించామని చెబుతున్నారు.

**నిర్మల్‌లో అత్యధిక వర్షపాతం...**

జిల్లా వ్యాప్తంగా ఈ వానకాలంలో ఇప్పటి వరకు 92.2 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అయితే గతేడాది ఇదే సమయానికి జి ల్లాలో సగటు వర్షపాతం 149.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కా గా, ప్రస్తుతం ఇంకా 57.3 మి.మీ. లోటుగా ఉన్నది. అయితే ఇప్పటి వరకు ఈ సీజన్‌లో అత్యధికంగా నిర్మల్‌లో164.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే కుభీర్‌లో 127.7 మి.మీ, తానూర్‌లో 67.8 మి.మీ, బాసరలో 92.3 మి.మీ, ముథోల్‌లో 90.3 మి.మీ, భైంసాలో 93.9 మి.మీ, కుంటాలలో 99.2 మి.మీ, నర్సాపూర్(జి) లో 129.4 మి.మీ, లోకేశ్వరంలో 104.4 మి.మీ, దిలావర్‌పూర్‌లో 81.7 మి.మీ, సారంగాపూర్‌లో 90.3 మి.మీ, నిర్మల్ రూరల్‌లో 128.4 మి.మీ, సోన్‌లో 57.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే లక్ష్మణచాందలో 75.4 మి.మీ, మామడలో 75.1 మి.మీ, పెంబిలో 75.3 మి.మీ, ఖానాపూర్‌లో 70.7 మి.మీ, కడెంలో 58.6 మి.మీ, దస్తూరాబాద్‌లో 69.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.




# ఇన్వెస్టిగేషన్ టూల్‌గా సైన్స్

- నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ▪ కమిషనరేట్‌లో బాసర జోన్-2 పోలీస్ డ్యూటీ మీట్
- హాజరైన నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ పోలీసులు

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను, సైన్స్‌ను ఇన్వెస్టిగేషన్ టూల్‌గా మార్చుకోవాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సిబ్బందికి సూచించారు. జోన్ – 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీమీట్ – 2025ను నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సీపీ బుధవారం ప్రారంభించారు. విధి నిర్వహణ సామర్థ్యం పెంచే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మీట్‌లో మూడు రోజులపాటు డిపార్ట్మెంటల్ పోటీలు కొనసాగనుండగా, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుంచి సీఐ స్థాయి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వెస్టిగేషన్ స్థాయి పెరుగుతుందని, పనిలో పోటీతత్వం అలవడుతుందన్నారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ ఎంపికల్లో భాగంగా నేరం జరిగిన చోట శ్రీక్లూస్ శ్రీసేకరణకు సంబంధించి పరీక్షను మొదటి రోజు నిర్వహించామన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్‌కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు బస్వారెడ్డి (అడ్మిన్), రామచంద్రరావు (ఏఆర్), సీసీఎస్ ఏసీపీ నాగవేంద్రచారి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ సీఐలు, ఏఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



## కొమురం భీం జంక్షన్ పునః రూపకల్పనపై సమీక్ష

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని కొమురం భీం జంక్షన్ పునః రూపకల్పన అంశంపై ఆదివాసీ సంఘ నాయకులతో బుధవారం కలెక్టర్ రాజర్షిషా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భీం విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్ వలన ట్రాఫిక్ నియంత్రణకు సమ స్యలు, ప్రమాదాలు ఎక్కువవుతున్నట్లు తెలిపారు. ఇటీ వల రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించారని గు ర్తు చేశారు. విగ్రహాన్ని ఏమాత్రం తాకకుండా, చుట్టూ ఉన్న రౌండ్ జంక్షన్ తొలగించి రూపకల్పన చేయనున్నారు.

## తాండూర్ సీఐ కుమారస్వామి బదిలీ




**తాండూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
తాండూర్ సీఐ కే. కుమారస్వామిని ఖమ్మం జిల్లా మధి ర సర్కిల్‌కు బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశే ఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలం ఇక్కడ పని చేసిన ఆయన గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. నకిలీ విత్తనాల నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు.

### చెన్నూర్ రూరల్ సీఐగా బన్సిలాల్..

చెన్నూర్ రూరల్ సీఐగా ఆర్.బన్సిలాల్ నియామకం అయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న ఆయనకు పోస్టింగ్ కల్పిస్తూ ఐజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## గ్లోబల్ లెర్నింగ్‌లో ఆర్జీయూకేటీ ముందడుగు



**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
బాసర ఆర్జీయూకేటీ గ్లోబల్ లెర్నింగ్‌లో మరో ముందడుగు వేసిందని వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అన్నారు. బుధవారం ఓఎస్ఓ మురళీదర్శన్తో కలిసి గ్లోబల్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-2026 విద్యాసంవత్సరానికి అమెరికాలోని ప్రఖ్యాత వార్టన్ బిజినెస్ స్కూల్, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా ద్వారా ఆఫర్ చేస్తున్న రెండు అంతర్జాతీయ ప్రోగ్రాంలకు సంబంధించి రూ.40 లక్షల విలువైన 453 ఉచిత కోర్సెరా లైసెన్సులు విద్యార్థులకు అందించామన్నారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు లీడర్షిప్, ఇన్నోవేషన్, మషీన్ లెర్నింగ్ వంటి అత్యవసర నైపుణ్యాలలో అంతర్జాతీయ సర్టిఫికేషన్తో కూడిన అనుభవాన్ని పొందనున్నారన్నారు. ఈ ప్రోగ్రాంలు నేటి నుంచి ఈనెల 14 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సుజయ్ సర్కార్, కోర్సు ఇన్స్ట్రక్టర్లు స్వాతి, స్వప్నిల్, ఐఐఈడీ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా కె.రఘురాం



**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.రఘురాం బుధవారం పూర్తి అదనపు (ఎఫ్ఏసీ) బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆయనకు ఆ శాఖ సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. గతంలో రెగ్యులర్ డీసీగా ఉన్న నరసింహారెడ్డి ఉద్యోగ విరమణ తర్వాత కరీంనగర్ డీసీ రవికాంత్ ఆదిలాబాద్ ఇంచార్జీగా కొనసాగారు. తాజాగా ఆయనను అదనపు బాధ్యతల నుంచి తప్పించారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో డీసీ బాధ్యతలు నిర్వహిస్తున్న రఘురాంకు ఆదిలాబాద్ డీసీగా అదనపు బాధ్యతలు కల్పించారు. ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐలు, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది డీసీకి పుష్పగుచ్ఛాలు అందజేశారు.




## బహిరంగ సభ సక్సెస్ చేయాలి

**ముథోల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న నిర్వహించనున్న కాంగ్రెస్ గ్రామాధ్యక్షు ల సమ్మేళన బహిరంగ సభను జయప్రదం చేయాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ ఇన్చార్జి, ముథోల్, ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాల ఎన్నికల సహ ఇన్చార్జి రాంభూపాల్ కోరారు. బుధవారం పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గ ఇన్చార్జి బీ నారాయణ్ రావు పటేల్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను బూత్ స్థాయిలో ప్రజలకు వివరించేందుకు గ్రామ అధ్యక్షులతో సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సభకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై దిశానిర్దేశం చే స్తారని తెలిపారు. నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆత్మ చైర్మన్ సిద్ధం వివేకా నంద, నాయకులు రాంచందర్, భోజరాం, ముత్యంరెడ్డి, శంకర్ తదితరులున్నారు.

### అధికసంఖ్యలో తరలిరావాలి...

**ఖానాపూర్:** ఈ నెల 4న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి రాంభూపాల్ కోరారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. నాయకులు దయానంద్, సత్యం, భూషణ్, మాజిద్, స్వప్నిల్రెడ్డి, యూసుఫ్ ఖాన్, షబ్బీర్ పాషా, సలీంఖాన్, షౌకత్ పాషా, గంగనర్సయ్య, కిశోర్నాయక్, శంకర్, సురేశ్, శ్రీనివాస్, రాజునాయక్, గంగాధర్, శ్యాం, అయూబ్, శేషాద్రి, రాజేశ్వర్, దియా తదితరులున్నారు.

## ఒకటి.. రెంటికి ఎటుపోవాలె?

### కంపు కొడుతున్న మరుగుదొడ్లు - నిర్వహణ కరువు.. పట్టించుకోని ఆర్టీసీ అధికారులు




**ఖానాపూర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్వహణ, పర్యవేక్షణ కరువై కంపు కొడుతున్నాయి. ఎటువంటి ముందుచూపు లేకుండా హడావుడిగా నిర్మించారు. వీటికి నిత్యం నీటి సౌకర్యం కల్పించాల్సి ఉండగా అటువంటి ఏర్పాట్లేమీ చేయలేదు. బస్టాండ్ ప్రాంగణంలో నిర్మించిన మరుగుదొడ్లు కంపు కొడుతుండడంతో కొంత మంది దీంతో ఆ ప్రాంతంలోనే బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మందుబాబులు ఏకంగా ప్రాయణ ప్రాంగణం ప్రాంతంలోనే కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. నీటి సౌకర్యం కల్పించలేని ఆర్టీసీ అధికారులు మూత్రశాలకు కంచెను అడ్డం పెట్టారు. అయినా బహిరంగంగా దాని చుట్టే మల మూత్ర విసర్జన చేస్తున్నారు. చుట్టు పక్కల షాపుల వారు, ప్రయాణికులు ప్రజలు దుర్వాసనతో నరకం చూస్తున్నారు.



కొన్ని మరుగుదొడ్లు పగిలిపోయినప్పటికీ వాటిని మరమ్మత్తు చేయించే వారు కరువైనారు. మరుగుదొడ్ల నిర్వాహణ అస్తవ్యస్తంగా తయారవడంతో అందులోకి పోవడానికి ప్రయాణికులు జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణపై దృష్టి సారించాల్సి ఉంది.



## అలరించిన పోలీస్ డ్యూటీ మీట్



**మంచిర్యాల, జూలై 2 (ప్రభాత సమాచారం)**
కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రారంభమైంది. నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ గుర్తించడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఏర్పాటు చేశారు. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాళేశ్వరం జోన్‌లోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్, కుమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్, గోదావరిఖని, ట్రాఫిక్, ఏఆర్ ఏసీపీలు మల్లారెడ్డి, రమేశ్, శ్రీనివాస్ ప్రతాప్, సీఐలు బాబురావు, సతీశ్, చంద్రశేఖర్ గౌడ్, దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చెర వీడిన ప్రభుత్వ అక్రమణ స్థలం

**ఆర్డీవో పర్యవేక్షణలో మిగులు స్థలాల తొలగింపు**



**కుభీర్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రం కుభీర్‌లో గత కొన్నేళ్ల నుండి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడకు అనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఒక వర్గానికి చెందిన కొందరు ఆక్రమించుకొని షెడ్లు వేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీని వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మేదరి గల్లి, ముఖ్యంగా శ్రీ విఠలేశ్వర ఆలయంలోనికి వర్షపు నీటితో పాటు మురికి నీరు చొరబడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయమై ఆలయ కమిటీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఫిర్యాదు చేయడంతో బైంసా ఆర్డీవో కు ఆక్రమణకు గురైన స్థలాన్ని ఖాళీ చేయించే బాధ్యతను అప్పగించారు. గత వారంలోనే సామాన్లన్నీ తొలగించినప్పటికీ షెడ్లను తొలగించకుండా ఆక్రమణదారులు మళ్లీ కబ్జా చేసేందుకు యత్నం చేస్తున్నారని, తొలగింపులో మరో రెండు దుకాణాలను తీయకపోవడంతో తాజాగా జూన్ 30 తేదీ సోమవారం గ్రామస్తులు మళ్లీ కలెక్టర్‌ను సంప్రదించారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం ఆర్డిఓ కోమల్ రెడ్డి కుభీర్ చేరుకుని జెసిబి తో తొలగింపజేస్తూ స్థలాన్ని చదును చేయించారు. కాగా మరో రెండు దుకాణాల షెడ్లను తొలగించడంలో కొంత అంతరాయం ఏర్పడింది. ఆ రెండు షెడ్లకు సంబంధించిన స్థలం వర్క్ బోర్డ్ సంబంధించినది అయినట్లు పలువురు పేర్కొనడంతో దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పించాలని ఆర్డీవో కోమల్ రెడ్డి కోరారు. రేపటిలోగా వాటిని సమర్పించాలని లేదంటే వాటిని తొలగింప చేస్తామని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. తాసిల్దార్ శివరాజ్, ఎంపీ ఓ మోహన్ సింగ్, సిఐ నైలు నాయక్, ఎస్ఐ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'మావోయిస్టులారా అడవిని వీడి ప్రజల్లోకి రండి'

**రెండు మండలాల్లో కలకలం రేపుతున్న పోస్టర్లు**

**వేమనపల్లి, జూలై 2 (ప్రభాత సమాచారం)**

మావోయిస్టు అక్కల్లారా, అన్నల్లారా మీరు నమ్మిన సిద్ధాంతాలు ఎక్కడున్నాయి. ఇప్పటికైనా అడవిని వదిలి ప్రజల్లోకి రండి అంటూ వేమనపల్లి, కన్నెపల్లి మండలాల్లోని పలు ప్రదేశాల్లో మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ పేరుతో దర్శనమిస్తున్నాయి. బుధవారం వేమనపల్లి మండలంలోని ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలైన సుంపుటం, కళ్లెంపెల్లి, ముక్కిడిగూడెం, కన్నెపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, తెలంగాణా గ్రామీణ బ్యాంక్ ఎదుట వెలసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఒకేసారి రెండు మండలాల్లో పలు ప్రదేశాల్లో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలంటూ మీ నలభై ఏళ్ల నాటి ఉద్యమ బాట ప్రజాదరణ లేక మోడుబారిన బీడు భూమిగా మారిందని, ఆయుధాలు మాకొద్దు ప్రజాధారణ ముద్దు అనే నినాదాలతో వెలసిన పోస్టర్లు రెండు మండలాల గ్రామాల్లో దర్శనమిచ్చాయి. సమాచారం అందుకున్న నీల్వాయి ఎస్సైశ్యామ్ పటేల్, కన్నెపల్లి ఎస్సై గంగారాం పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అడగగా ఎవరు వేశారో మాకు తెలియదని చెప్పడంతో పోస్టర్లు అంటించినవారి వివరాల కోసం పోలీసులు వెతుకుతు న్నారు.

**మన జీవనంలో బతకండి : శ్యామ్ పటేల్ నీల్వాయి ఎస్సై..**

మావోయిస్టులారా అటవీ ప్రాంతాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలవండి మీకు ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాలు అందించి మీ జీవన శైలిని మా ర్చేందుకు పోలీస్ అన్ని రకాల సహకరిస్తాం. మీరు మారి, మీ పిల్లలతో, మీ కుటుంబాలతో ప్రజల్లో బతకండి పోలీసులు ఉన్నది ప్రజల రక్షణకే అని ఎస్సై తెలిపారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# జలపాతాలకు జలకళ

**ఆదిలాబాద్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని జలపాతాలకు జలకళ ఉట్టిపడుతున్నది. స్థానికంగా వర్షం కురుస్తుండడం, ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండడంతో జలపాతాలు పోటెత్తుతున్నాయి. కుంటాల జలపాతంలోకి కడెం నుంచి వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతుండడంతో జలపాతం కళకళలాడుతున్నది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో సాసర్‌కుండ్ పరవళ్లు తొక్కుతున్నది. జలపాతం నిండుగా పారుతుండడంతో మహారాష్ట్రతోపాటు తెలంగాణ సరిహద్దు గ్రామాల ప్రజలు అందాలను వీక్షిస్తున్నారు. సెల్ ఫోన్‌లలో ఫొటోలను నిక్షిప్తం చేసుకుంటున్నారు. ఇచ్చోడ మండలంలోని గాయత్రి మెడిగూడకు నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న గాయత్రి జలపాతం సుమారు 250 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. జలపాతం నిండుగా పారుతుండడంతో చూపరులను ఆకట్టుకుంటున్నది. భీంపూర్ మండలంలోని గుంజాల సమీప చిరు జలపాతం సందర్శకులను ఆకట్టుకుంటున్నది. మహారాష్ట్ర నుంచి ప్రవహించే వాగు ధనోరా మీదుగా ఇలా గుంజాల గుండా పెన్‌గంగకు వెళ్తున్నది. గుంజాల జలపాతం చూడడానికి సెలవు దినాలలో సందర్శకులు వస్తున్నారు. దీనిని టూరిజం కేంద్రంగా గుర్తించాలని ఇప్పటికే అధికారులు ప్రతిపాదనలు పంపారు.





### గోదావరి, కృష్ణా నదీ పరివాహక

# జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**వరద నియంత్రణ చర్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం**

**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

గోదావరి, కృష్ణా నదీ పరివాహక జిల్లాల కలెక్టర్లు వరద నివారణ చర్యలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి కల సాకారం కావాలని మంత్రి ఆదేశించారు. అలాగే భూభారతి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో వరద నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. సమగ్ర విపత్తు నిర్వహణ పుస్తకాన్ని ఇప్పటికే రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దశలవారీగా కొనసాగుతోందని, అర్హులైన వారందరికీ సొంత ఇల్లు కల్పించేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జిల్లాలో భూభారతి చట్ట అమలులో భాగంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజల దరఖాస్తులను స్వీకరించామని, నోటీసులు జారీ చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.





# ప్రాజెక్టుల్లో చేపల వేట నిషేధం

**నిర్మల్, జూలై 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టుల్లో జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేటను నిషేధం చేసినట్టు జిల్లా మత్స్యశాఖ అధికారి రాజన ర్సయ్య తెలిపారు. జిల్లాలోని కడెం ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉండడం కొత్తనీరు ప్రవహించడం ఈ ప్రాంతంలో నీటిలో ఉన్న చేప పిల్లలు గుడ్లు పెట్టే అవకా శం ఉన్నందున చేపల వేటను నిషేధం చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు రెండు నెలల పాటు ఈ ప్రాజెక్టులో చేపలు పట్టరాదని ఆయన సూచించారు.

